


# లక్ష్మి దొరి

'బ్లూలిమొసైన్' దూసుకుని పోయింది గేటు 'ంండా, అవరణచుట్టూ ఉన్న ప్రహరీగోడను దాటు కుని. కారునిచూసి వాచ్‌మన్ పరుగెత్తుకుని వచ్చాడు. వెన్నెల అందంగా కాస్తున్నది.

కారు స్విచ్ ఆఫ్‌చేసి భాస్కర్ దిగాడు. వెనకాలనుంచి ఉష దిగి కారు నానుకుని అలవోకగా నిలబడింది. వెన్నె లలో కారూ, కారుకంటె ఉషా అందంగా ఉన్నారు.

"అంతా శుభ్రంగా ఉంచావా?" అన్నాడు భాస్కర్, సామానులు లోపలికి చేరవేస్తున్న వాచ్‌మన్‌ను ఉద్దే శించి.

"చిత్తం" అని తల నాలుగుసార్లు అటూ ఇటూ ఊపాడు అతడు.

"ఆయన వచ్చారా?" అన్నాడు భాస్కర్.

"నిన్ననే వచ్చారండి" అన్నాడు అతను అర్థమయి నట్టు. డ్రాయింగురూము పక్కనున్న మొక్కలలోనించి దగ్గు వినబడింది.

"అరగంటలో డిన్నర్ ఏర్పాటు చెయ్యి" అని అతనితో చెప్పి, "కాసేపు వెన్నెలలో అలా తిరిగి వద్దాము డియర్!" అంటూ ఉషను తీసుకుని నడిచాడు భాస్కర్. అందంగా ఉన్న ఉష మొహంలోని దిగులు స్పష్టంగా గుర్తించాడు భాస్కర్. కాని దానిని తీర్చ టానికి అతను అసహాయుడయిపోయి ఉన్నాడు. అందాన్ని చూసినప్పుడల్లా అలా ఉషలోదిగులు తొంగిచూస్తుంది.

చెట్లన్నీ వెన్నెలలో స్నానంచేస్తూ ఆనందంగా తల లూగిస్తున్నాయి. దూరాన ఉన్న పల్లెలోనుంచి అస్పష్ట మయిన ధ్వనులు వినిపిస్తున్నాయి. ఊరు ఇంకా మాటుమణగలేదు.

"ఇదుగో, ఇక్కడే నాకు ఆ సవ్వడి వినిపించింది ఆనాడు" అన్నాడు తర్జనితో ఒక ప్రదేశాన్ని నిర్దేశిస్తూ భాస్కర్.

"అట్లాగా!" అంటూ పేలవంగా నవ్వింది ఉష.

అలిసిపోయేలా నడిచారు ఇద్దరూ. వాళ్ళు తిరిగి వచ్చేసరికి అంతా సిద్ధంగా ఉంది.

ఆరుబయట వెన్నెలలో టేబుల్ వేశారు. దాని మీద పరిచిన తెల్లటి టేబుల్‌క్లాత్ వెన్నెలలో అందంగా మెరుస్తున్నది. అందంగా అమర్చబడి ఉంది అందమయిన చైనా క్రోకరీ.

మాట్లాడుక
రెండు కప్పు
మాట్లాడాడు
కాస్సేపటికే అ
"నీకు నిద్ర
తరవాత నేను వ
భాస్కర్.
మంచంమీ
జారిపోయింది
నలతో ఉష అలి
ఎదురయిన వా
రండి" అన్నాడ
"గుడ్, ఎ
"నలుగురం
"మంచిది.
కూర్చోబెట్టు"
వెళ్ళాడు భాస్క
వెన్నెలలో
సింది. విలాసం
భాస్కర్‌ని చూ
తల ఆయన. "
వాళ్ళు వచ్చారు.
రించాడు భాస
సిద్ధం అయింది
మన కార్యం తీర
పడుతుంది. ఎ
గదా!" అంటూ
"అది ఎ
భాస్కర్.
ఒక్కసారిగా
వింటున్నట్టుంద
తల వెన్నెలలో
"మీరు వి
తరవాత.
"విన్నాను.
అక్కడినుంచే."
"అవును.

# ...ంది



...ంటూ భోజనం ముగించారు.

...లో వేడివేడి కాఫీవచ్చింది. ఉషారుగా ...స్కర్. కాని ఉషలో ఉషారు లేనేలేదు. ...లించటం ప్రారంభించింది ఆమె.

...మ్మ న్నట్లున్నది. పడుకో. కనబడిన ...ప్తి లేపుతాను'' అని బయటికి వెళ్ళాడు

...క పడుకుని నిమిషంలో నిద్రలోకి ...ఉష. తీరనికోరికలు నిండిన ఆలోచ ...పోయి ఉంది ఎన్నాళ్ళనుంచో. బయట ...క్మన్ ''తవ్వకానికి మనుషులు వచ్చా ...

...తమంది వచ్చారు?''

...దుగురు ఉన్నారండి.''

...వాళ్ళని మాట్లాడకుండా అక్కడ ...అంటూ పక్కకు తిరిగి అవరణలోనికి ...న్ పూలమొక్కలలో దారివెంబడి. ...తని డెకరాన్ సూట్ అందంగా మెరి ...' తల ఊపి సిగరెట్ వెలిగించాడు. ...సి కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు బట్ట... ...భోజనం అయింది గదా! మనుషులూ ...కథ్మ్ టయిమెంతన్నారు?'' అని పలక... ...ర్, ''పదకొండుంపావండి. అంతా ...గదా, ఇక పని ప్రారంభిస్తే ఒక గంటలో ...తుంది. మీ అదృష్ట భాండము బయట ...డుకయినా మంచిది. డ్రై ఫ్రూట్ తెచ్చారు ...వ్వేడతను బుగ్గలు ఊగేటట్టు. ...గ్గి మరిచిపోతానా?'' అని నవ్వాడు

...నిశ్శబ్దం ఆవరించింది. చెవి ఒగ్గి ఏదో ...విన్నాడతడు కాసేపు. నున్నని బట్ట ...కొంది.

...న్నారా?'' అన్నాడతడు రెండు నిమిషాల

...ఏదో అస్పష్టమయిన మూలుగు. అదే. ...ఆనందంగా అన్నాడు భాస్కర్. ...నంకెళ్ళతో మూలుగుతున్నది. 'ఈ

